
ధర్మారంలో కోలాటమాడుతున్న ఆర్యవైశ్య మహిళలు


పెద్దపల్లిలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి


ఓదెల మల్లికార్జునస్వామి దేవస్థానంలోని గణపయ్యను చెరువులో నిమజ్జనం చేస్తున్న ఈవో సదయ్య, సిబ్బంది


గోదావరిఖని: ఎడ్ల బండిపై వినాయకున్ని నిమజ్జనానికి తీసుకెళ్తున్న మాజీ కార్పొరేటర్ నగునూరి సుమలత


యైటింక్లయిన్‌కాలనీ: నిమజ్జన శోభాయాత్ర

వినాయకా.. సెలవిక..

జిల్లాలో 9 రోజులు పూజలందుకున్న గణనాథుడు శుక్రవారం నిమజ్జనానికి తరలాడు. భక్తులు వాహనాలను అలంకరించి అందులో వినాయకున్ని ఉంచి శోభాయాత్ర చేపట్టారు. చిన్నాపెద్దా తేడా లేకుండా నృత్యాలు చేస్తూ సందడి చేశారు. మహిళలు కోలాటమాడారు. ఆయా గ్రామాల్లోని చెరువులు, మానేరులో నిమజ్జనం చేశారు. మరికొన్ని విగ్రహాలను గోదావరి నదికి తరలించారు. – సాక్షి నెట్‌వర్క్


కాల్వశ్రీరాంపూర్: పెగడపల్లిలో మహిళల కోలాటం


సుల్తానాబాద్‌రూరల్: కదంబాపూర్‌లో శాలివాహన యూత్ ఆధ్వర్యంలో..


గోదావరిఖని: తలపై లడ్డూతో మాజీ ఎమ్మెల్యే చందర్


రామగిరి: రత్నాపూర్‌లోని రాంనగర్‌లో లడ్డూ కైవసం చేసుకున్న పొన్నం రోహిత్


జ్యోతినగర్: గణేశ్ మహారాజ్‌కీ జై అంటున్న భక్తులు


ముత్తారం: నిమజ్జనానికి తరలుతున్న గణనాథుడు


పెద్దపల్లి రూరల్: నిట్టూరులో..


పెద్దపల్లి రూరల్: హనుమంతునిపేటలో..


పెద్దపల్లి రూరల్: అర్చకుడిని సత్కరిస్తున్న అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ ఉప్పు రాజు తదితరులు


ఎలిగేడు: ధూళికట్ట ఊర చెరువు వద్ద నిమజ్జన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు


జూలపల్లిలో..


మంథనిరూరల్: గుంజపడుగులో పూజలు చేస్తున్న మహిళలు


యైటింక్లయిన్‌కాలనీ: లడ్డూ దక్కించుకున్న ప్రసాద్-వసంత దంపతులు


జూలపల్లి: పెద్దాపూర్‌లో వానరాలు వీరంగం సృష్టిస్తున్నాయి. ఇళ్లపై పెంకులు తీసి కింద పడేస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు. కాలినడకన వెళ్లేందుకు గ్రామస్తులు, చిన్నారులు జంకుతున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 97053 46608, 98499 71500


ధర్మారం: ఉపాధ్యాయులను సన్మానిస్తున్న మల్లేశం


కమలాకర్‌కు అవార్డు అందజేస్తున్న మధుసూదన్‌రెడ్డి

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ధర్మారం: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఇప్ప మల్లేశం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఉపాధ్యాయులు కందుకూరి భాస్కర్, గోనే సత్యం, శ్రావణ్‌కుమార్, సౌజన్య, శ్రీలత, స్రవంతి, కరుణాకర్, సతీశ్‌ను క్లబ్ సభ్యులు సన్మానించారు. సామ ఎల్లారెడ్డి, తస్నీరు రాజేందర్, మునిందర్‌రెడ్డి, రవీందర్ శెట్టి, భూతగడ్డ రవి, లక్ష్మినర్సయ్య, చంద్రకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

మంథని: మంథనిలోని హనుమాన్ దేవాలయంలో పలువురు ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులను సన్మానించారు. చిలప్పగారి సునీల్, రామగుడు శ్యామల, దహగం లక్ష్మి, పనకంటి శ్రీకాంత్‌ను సత్కరించారు. దహగం లింగన్న, మోహన్‌శర్మ అవధాని, లోకే రాధాకిషన్, శశిభూషణ్ కాచే, పనకంటి చంద్రశేఖర్, లోకే మనోహర్, రమాకాంత్, దహగం శ్రీపాద్, చిలప్పగారి గణేశ్, కొంతం మోహన్ తదితరులున్నారు.

సుల్తానాబాద్: ఉపాధ్యాయులు, లెక్చరర్లు విద్యార్థులకు మార్గదర్శకంగా నిలవాల్సిన అవసరముందని రిటైర్డ్ ప్రొఫెసర్ మధుసూదన్‌రెడ్డి, మురళి అన్నారు. కరీంనగర్‌లోని వాగ్దేవిలో ఉమ్మడి జిల్లా ఉత్తమ లెక్చరర్లను సన్మానించారు. సుల్తానాబాద్ లెక్చరర్ బండారి కమలాకర్‌కు అవార్డుతోపాటు ప్రశంసాపత్రం అందజేశారు.


కాల్వశ్రీరాంపూర్‌లో ఉపాధ్యాయున్ని సన్మానిస్తున్న మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ తదితరులు

కాల్వశ్రీరాంపూర్: కాల్వశ్రీరాంపూర్‌లో మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ ఉపాధ్యాయులను సన్మానించారు. ఏఎంసీ వైస్ చైర్మన్ సబ్బని రాజమల్లు, మాజీ సర్పంచులు మాదాసు సతీశ్, ఆడెపు శ్రీదేవి రాజు, మాజీ ఉప సర్పంచ్ ఆడెపు శ్రీనివాస్, నాయకులు గోలి సుధాకర్, రమేశ్, శంకర్, కాసర్ల సీను, ఎనగంటి రవి, ఒడ్నాల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సుల్తానాబాద్‌రూరల్: గర్రెపల్లిలోని మోడల్ స్కూల్‌లో కళాశాల అధ్యాపకులను సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ ప్రతినిధులు సన్మానించారు. ప్రిన్సిపాల్ గోల్డి బల్బీర్‌కౌర్, క్లబ్ అధ్యక్షుడు తిరుమల్‌రావు, ప్రతినిధులు వల్స నీలయ్య, సాంబమూర్తి, సతీశ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

అహర్నిశలు శ్రమించిన నేత కొమురయ్య

గోదావరిఖని: కార్మికవర్గ శ్రేయస్సు కోసం అహర్నిశలు శ్రమించిన నేత మనుబోతుల కొమురయ్య అని ఏఐటీయూసీ నాయకులు అన్నారు. శుక్రవారం స్థానిక భాస్కర్‌రావు భవన్‌లో కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. మడ్డి ఎల్లాగౌడ్, ఆరెల్లి పోశం, గోసిక మోహన్, గౌతం గోవర్ధన్, కనకరాజు, సంకె అశోక్, సయ్యద్ సోహేల్, తొడుపునూరి రమేశ్‌కుమార్, ఎంఏ గౌస్ తదితరులు పాల్గొన్నారు.


నివాళి అర్పిస్తున్న నాయకులు

శభాష్.. పోలీస్..

జ్యోతినగర్: గురువారం అర్ధరాత్రి మందమర్రికి చెందిన ఓ కుటుంబం వైద్య పరీక్షల నిమిత్తం హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తుండగా.. రామగుండం బైపాస్ రోడ్డు వద్ద వారి వాహనం పంచర్ కావడంతో నిలిచిపోయింది. బాధిత కుటుంబం 100 నంబర్‌కు డయల్ చేశారు. ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్ట్స్ సిబ్బంది అక్కడికి చేరుకొని టైర్ పంచర్ చేయించారు. బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ నవీన్‌రావు, హోంగార్డు రాజుకు వారు కృతజ్ఞతలు తెలిపారు.


మందమర్రి వాసులతో సిబ్బంది

క్లుప్తంగా

డీపీవోకు సత్కారం


వీరబుచ్చయ్యను సత్కరిస్తున్న డీఎల్‌పీవో తదితరులు

పెద్దపల్లిరూరల్: జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించి ఏడాది పూర్తయిన సందర్భంగా శుక్రవారం డీపీవో వీరబుచ్చయ్యను పంచాయతీ అధికారులు సత్కరించారు. కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో డీఎల్‌పీవో వేణుగోపాల్, పలువురు అధికారులు, కార్యాలయ సిబ్బంది సన్మానించారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

కాల్వశ్రీరాంపూర్: కూనారం గ్రామం నుంచి పెద్దరాతుపల్లి గ్రామాలకు రూ.10కోట్లతో తారు రోడ్డు మంజూరైనట్లు మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్ పేర్కొన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు చొరవతో గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిధులు మంజూరైనట్లు తెలిపారు.

బస్టాండ్ ఆవరణలో ఉచిత వైద్యశిబిరం

పెద్దపల్లిరూరల్: బస్టాండ్ ఆవరణలో శుక్రవారం మెడికవర్ ఆసుపత్రి నిర్వాహకులు ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. బీపీ, షుగర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. బస్టాండ్ మేనేజర్ రాంగోపాల్‌రెడ్డి, కరుణాకర్, హరీశ్, శ్రీనివాస్ తదితరులున్నారు.

డిగ్రీ విద్యార్థినికి చేయూత

పెద్దపల్లిరూరల్: గౌరెడ్డిపేట గ్రామానికి చెందిన డిగ్రీ విద్యార్థినికి శుక్రవారం రంగనాయక క్లబ్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, కోఆర్డినేటర్ కొమ్ము కరుణాకర్ రూ.11వేల ఆర్థిక సాయమందించారు. సభ్యులు తిరుపతిరెడ్డి, సంపత్, అశోక్, మోహన్ తదితరులున్నారు.

రక్తదాన శిబిరం

పెద్దపల్లిరూరల్: పెద్దపల్లిలో శుక్రవారం మర్కజీమిలాద్ కమిటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే విజయరమణారావు, ఏసీపీ కృష్ణ, రక్తదాతలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రోజుకో అర్ధగంట పఠనం

- విద్యార్థుల్లో పఠనాసక్తి పెంచేలా సర్కారు బడుల్లో కార్యక్రమం
- సృజనాత్మకత వెలికితీసేలా విద్యాశాఖ నిర్ణయం
- 15 వరకు ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగింపు


ఆరెంద పాఠశాలలో పుస్తక పఠనం చేస్తున్న విద్యార్థులు

మంథనిరూరల్: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం దిశగా ఓవైపు ఏర్పాట్లు చేస్తూనే మరోవైపు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీసేందుకు పకడ్బందీ చర్యలకు విద్యాశాఖ శ్రీకారం చుట్టింది. రాష్ట్ర సమగ్ర శిక్ష, రూం టూ రీడ్ ఇండియా ట్రస్ట్ సహకారంలో ఈనెల 1 నుంచి 15 వరకు ప్రత్యేక పఠన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. విద్యార్థుల్లో పుస్తక పఠనంపై ఆసక్తి పెంచేలా మంథని మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ కార్యక్రమం ప్రతీరోజు నిర్వహిస్తున్నారు.

రోజుకో అర్ధగంట కేటాయింపు

మంథని మండలంలో 39 ప్రాథమిక, 9 యూపీఎస్, 7 హైస్కూళ్లుండగా.. ఇందులో 1,700 మంది విద్యార్థులు చదువుతున్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిరోజు పుస్తక పఠనానికి అర్ధగంట కేటాయించారు. ఒక్కో పాఠశాలలో ఒక్కోవిధంగా సమయం కేటాయించారు. కొన్ని స్కూళ్లలో మధ్యాహ్న భోజనం తర్వాత, మరికొన్ని పాఠశాలల్లో సాయంత్రం పాఠశాల ముగింపునకు ముందు అరగంట సమయం కేటాయించి విద్యార్థులకు ప్రత్యేక రూంలో పుస్తక పఠనం చేయిస్తున్నారు.

సృజనాత్మకత పెంపొందేలా..

పుస్తక పఠనం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, భావ వ్యక్తీకరణతోపాటు చదువుపై ఆసక్తి పెరుగుతుందనే అభిప్రాయాలను ఉపాధ్యాయులు వ్యక్తం చేస్తున్నారు. హోంవర్క్ ఇవ్వడం కంటే ఈ పుస్తక పఠనం ద్వారా విద్యార్థులకు మేలు జరుగుతుందని చెప్తున్నారు. పుస్తక పఠనం విద్యార్థుల మేధో సామర్థ్యం పెంచుతుందని ఉపాధ్యాయులు తెలిపారు.

ఇప్పటికే గ్రంథాలయాల్లో..

ప్రభుత్వం ఈ విద్యాసంవత్సరంలో ప్రతీ పాఠశాలలో గ్రంథాలయాలు ఏర్పాటు చేసింది. ఈక్రమంలో విద్యార్థులకు సమయం దొరికినప్పుడు గ్రంథాలయాల్లో పుస్తకాలు చదివే అలవాటు చేశారు. లైబ్రరీలో లభించే పుస్తకాల ద్వారా విద్యార్థుల్లో జ్ఞానం పెంపొందేలా చర్యలు చేపట్టారు.

చాలా బాగుంది



ప్రతీరోజు అరగంట ప్రత్యేకంగా చదువు కోవడం చాలా బాగుంది. కథల పుస్తకాలు, సాహిత్య పత్రికలు చదవడం ద్వారా విషయ పరిజ్ఞానం పెరిగే అవకాశం ఉంటుంది. పఠన కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెరుగుతుంది.

– డి.అక్షర, పదోతరగతి విద్యార్థి, ఆరెంద

చివరి పీరియడ్‌లో..



మా పాఠశాలలో చివరి పీరియడ్‌లో అరగంట పఠన కార్యక్రమానికి కేటాయించాం. ప్రతీరోజు పుస్తక పఠనం చేయిస్తున్నాం. ఈ కార్యక్రమంతో విద్యార్థుల్లో చదువుపై ఆసక్తితోపాటు మేధాశక్తి పెంచే అవకాశాలున్నాయి.

– ఈదులపల్లి నర్సింహారావు, హెచ్‌ఎం, జెడ్పీహెచ్‌ఎస్, ఆరెంద


రోడ్డుపై నిలిచిన బురద నీరు


జ్వరంతో బాధపడుతున్న రాములు

ఇళ్ల మధ్య బురద నీరు

యైటింక్లయిన్‌కాలనీ: సింగరేణి ప్రభావిత గ్రామమైన రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్ కాలనీ 19వ(20 న్యూ) డివిజన్ గోపాల్‌నగర్ ఏరియాలోని లోతట్టు ప్రాంతంలోని ఇళ్ల మధ్య నిర్మించిన రోడ్డుకు సైడ్ డ్రైనేజీ కాలువలు నిర్మించలేదు. దీంతో వర్షం నీటితోపాటు బురద నీరు ఇళ్ల మధ్య రోడ్డుపై నిలిచి ఉండడంతో.. ఆ ఏరియా వాసులు బయటకు రాలేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వానాకాలం కావడంతో ఎక్కువ రోజులపాటు రోడ్డుపై వర్షపు, బురద నీరు నిలిచి ఉండి పందులు స్వైర విహారం చేస్తున్నాయని అంటున్నారు. ఈగలు, దోమలు పెరిగిపోవడంతో ఏరియాలో నివాసముంటున్న 15 కుటుంబాల్లో చాలా కుటుంబాలు సీజనల్ వ్యాధులతో బాధ పడుతున్నట్లు వాపోతున్నారు. వైద్య సిబ్బంది సైతం మా ఏరియాకు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా రామగుండం మున్సిపల్ సంబంధిత అధికారులు స్పందించి తాత్కాలికంగా రోడ్డుపై బురద నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని గోపాల్‌నగర్ వాసులు కోరుతున్నారు.

10 రోజులైనా తగ్గడం లేదు



బురద నీరు మా ఇంటి ఎదుట నిలిచి ఉండడంతో దోమలు, ఈగలు పెరిగిపోయాయి. పందులు సైతం రావడంతో దుర్వాసన వస్తోంది. దోమల కారణంగా నిద్ర పట్టడం లేదు. 10 రోజుల నుంచి జ్వరంతో బాధ పడుతున్నాం. జ్వరం తగ్గడం లేదు.

– లక్ష్మి, గోపాల్‌నగర్ వాసి


సూరయ్యపల్లిలో నిరసన తెలుపుతున్న డీలర్లు

రేషన్ దుకాణాల బంద్ విజయవంతం

మంథనిరూరల్: రేషన్ డీలర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించకపోవడాన్ని నిరసిస్తూ ఒక్కరోజు రేషన్ దుకాణాల బంద్ మండలంలో విజయవంతమైంది. శుక్రవారం సూరయ్యపల్లి గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద డీలర్లు నిరసన వ్యక్తం చేశారు. 5 నెలలుగా కేంద్రం నుంచి కమీషన్ రాలేదని, ప్రభుత్వం మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా రూ.300 కమీషన్, రూ.5వేల వేతనం చెల్లించాలన్నారు. మండల అధ్యక్షురాలు పింగిలి జయప్రద ఆధ్వర్యంలో రేషన్ దుకాణాలు బంద్ పాటించి నిరసన తెలిపారు.

ఎలిగేడు: మండలంలో రేషన్ దుకాణాల సమ్మె విజయవంతమైందని డీలర్ల సంఘం అధ్యక్షుడు సుంకనపల్లి రాజయ్య, జిల్లా నాయకుడు వేల్పూరి అశోక్‌రావు తెలిపారు. డీలర్ల సంఘం నాయకులు శంకర్, ఐట్ల రమాదేవి శ్రీనివాస్, పుల్యాల సరిత, రవీందర్‌రెడ్డి, సువర్ణ రాజమ్మ, తిరుపతి సమ్మెలో పాల్గొన్నారు.